ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 16-03-2026 సంపుటి : 1 సంచిక :268 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## మమత సర్కార్కు కౌంటెన్ ఆరంభం

- బెంగాల్లో 'మార్పు అనే తుపానును' ఎవరూ ఆపలేరు
- ఎన్నికల వేళ బెంగాల్లో ప్రధాన మంత్రి సుడిగాలి పర్యటన
- రూ. 18,680 కోట్లతో కనెక్టివిటీ ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోడీ



అక్రమ చొరబాటుదారులను రక్షించేందుకే తృణమూల్ కాంగ్రెస్ ఎఆర్ (స్టేట్ ఐడెంటిటీ రిజిస్టర్)ప్రక్రియను వ్యతిరేకిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ సర్కార్ ఇలా చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో టీఎంసీ పాలనలో అదుపులేని అక్రమ వలసల వల్ల అనేక ప్రాంతాల్లో హిందువులు మైనారిటీలుగా మారిపోయారని పేర్కొన్నారు. కోల్కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన మోదీ, టీఎంసీపై విమర్శల వర్షం కురిపించారు.

## గ్యాస్ పై ప్రజలు ఆందోళన చెందొద్దు




- కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు

మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు - సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి - వంట గ్యాస్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు - ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకూ ప్రాధాన్యం్న రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు - బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు - వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి - మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్

## ఫలించిన ప్రధాని మోడీ దౌత్య వ్యూహం

- హార్మూజ్ జలసంధిని దాటిన భారత ఎల్పీజీ ట్యాంకర్!- శివాలిక్ ఓడ చుట్టూ రక్షణగా భారత నావికాదళ యుద్ధనౌకలు



## విశాఖకు 'సెమీ రింగ్ రోడ్డు'... మూడేళ్లలో మెట్రో పూర్తి

విశాఖ నగరంలో నానాటికీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.
విశాఖకు సెమీ రింగ్ రోడ్డు.. మూడేళ్లలో మెట్రో పూర్తి: మంత్రి నారాయణ
విశాఖ నగరంలో నానాటికీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.



ఇందులో భాగంగా నగరానికి సెమీ రింగ్ రోడ్డు నిర్మించనున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. ఆదివారం విశాఖలో నిర్వహించిన పట్టణ గృహ నిర్మాణ శాఖ ప్రాంతీయ వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీల స్వయం సమృద్ధి, అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు.విశాఖ ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు సెమీ రింగ్ రోడ్డు ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని, దీనిపై ప్రస్తుతం వీఎంఆర్డీఏ క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేస్తోందని మంత్రి తెలిపారు. విశాఖ మెట్రోకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి మరో ఒకటి రెండు నెలల్లో తుది అనుమతులు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం

## మహిళలు ఎదగాలి

- మార్పుకు నాయకులు కావాలి గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు..
- ఉద్యోగ సృష్టికర్తలు కావాలి
- బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితం
- ఢిల్లీలో జరిగిన సదస్సులో మంత్రి సీతక్క




బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు" సాగిన తన జీవిత ప్రయాణం ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబిస్తుందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సాధించే మార్పే శాశ్వతమని ఆమె అన్నారు.

## వివేకా హత్య కేసు..


### సీబీఐ బాధ్యతగా విచారణ చేయలేదు



మాజీ మంత్రి వివేకా హత్య కేసులో సీబీఐ విచారణపై ఆయన కుమార్తె సునీత అసంతృప్తి వ్యక్తం చేశారు. సీబీఐ బాధ్యతగా విచారణ చేయలేదని ఆరోపించారు. కడప జిల్లా పులివెందులలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "నా తండ్రి హత్య కేసులో అందరూ మాకు అన్యాయం చేస్తున్నారు. కీలక నిందితుల విషయంలో చెప్పింది వినడమే తప్ప సీబీఐ లోతుగా విచారణ చేపట్టలేదు. నిందితుల మధ్య జరిగిన ఫోన్ సంభాషణలను సీరియస్‌గా తీసుకోలేదు. హత్య జరగడానికి ముందు, తర్వాత కిరణ్ యాదవ్ అనేక మందితో ఫోన్‌లో మాట్లాడారు. సాక్షిలో గుండెపోటుతో వివేకా మృతి అని రావడానికి ఒక నిమిషం ముందే కిరణ్ యాదవ్.. అర్జున్‌రెడ్డికి మెసేజ్ పంపాడు.

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు

- పీపుల్ రైట్స్ స్వచ్ఛంద సంస్థ ఆందోళన


PEOPLE RIGHTS
VOLUNTARY ORGANIZATION
Rajeev Nagar, Lawyer Peta, Ongole, Prakasam(Dt) : 523002
Mob : 9391359017, 9550449017
Date : 15/3/26
E-Mail : peoplerights.2011.161@g
FaceBook: Peoplerights India



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారులు అనుసరిస్తున్న తీరుపై ఒంగోలుకు చెందిన 'పీపుల్ రైట్స్' స్వచ్ఛంద సంస్థ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఒక లేఖ రాస్తూ, రెవెన్యూ యంత్రాంగంలో జరుగుతున్న అవకతవకలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి ఆశయాలకు విరుద్ధంగా కింది స్థాయి అధికారులు వ్యవహరిస్తున్నారని, దీనివల్ల సామాన్య రైతులు తమ భూ హక్కుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పీపుల్ రైట్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక చైర్మన్ పి.చించురామయ్య మాట్లాడుతూ ముఖ్యంగా రీ-సర్వే పేరుతో చేస్తున్న మార్పులు క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉన్నాయని, రికార్డుల నమోదులో పారదర్శకత లోపించిందని పీపుల్ రైట్స్ సంస్థ ఆరోపించింది. అర్హులైన రైతులకు న్యాయం చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని, పదేపదే కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం ఉండటం లేదని పేర్కొన్నారు. రాజకీయ ఒత్తిళ్లు లేదా ఇతర ప్రలోభాలకు లోనై భూముల వివరాలను మార్పు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, ఇది భవిష్యత్తులో మరిన్ని భూ వివాదాలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలన్నా, రైతులకు భరోసా కలగాలన్నా ఉన్నతాధికారులు తక్షణమే ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని సంస్థ డిమాండ్ చేసింది. ప్రతి గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే పనులను నిశితంగా పరిశీలించాలని, తప్పుడు రికార్డులు సృష్టించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి స్వయంగా స్పందించి రెవెన్యూ శాఖలో ప్రక్షాళన చేపట్టి, రైతులకు న్యాయం జరిగేలా చూడాలని పీపుల్ రైట్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక చైర్మన్ పి చెంచురామయ్య అన్నారు.

# ఉద్యమి సభ్యత్వానికి మరో రెండు రోజులు మాత్రమే గడువు

**- కొట్టే సాయి ప్రసాద్, నవీన్ కుమార్**

**శ్రీకాళహస్తి, మార్చి 15, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**

జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కోసం మరో రెండు రోజులు మాత్రమే గడువు మిగిలి ఉందని జనసేన నాయకుడు పసుపులేటి నవీన్ కుమార్ తెలిపారు. ఉద్యమి సభ్యత్వం ద్వారా కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.శ్రీకాళహస్తీశ్వర ఆలయ చైర్మన్, జనసేన నాయకుడు కొట్టే సాయి ప్రసాద్ సూచనల మేరకు నవీన్ కుమార్‌తో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలు మండలాలు, గ్రామాలు, పట్టణంలోని ప్రతి వీధికి వెళ్లి ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి ఉద్యమి సభ్యత్వంలో చేరాలని కోరుతున్నట్లు చెప్పారు.

**- సభ్యత్వం ఉన్నవారికి కమిటీలో బాధ్యతలు**

ఉద్యమి సభ్యత్వం పొందిన వారికి పార్టీ సభ్యునిగా గుర్తింపు, గౌరవం లభించడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అలాగే పార్టీ కమిటీల్లో బాధ్యతలు అప్పగించేందుకు సభ్యత్వం తప్పనిసరి అవుతుందని పేర్కొన్నారు. సభ్యత్వం



ఉన్న వారికి మాత్రమే నాయకత్వ బాధ్యతలు ఇవ్వబడతాయని వివరించారు.అదనంగా నాయకత్వ శిక్షణ పొందే అవకాశంతో పాటు భవిష్యత్తులో నాయకులుగా ఎదిగే అవకాశాలు కూడా సభ్యులకు లభిస్తాయని చెప్పారు.

**- కార్యకర్తల కుటుంబాలకు భరోసా**

ముఖ్యంగా ఉద్యమి సభ్యత్వంతో రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉండటంతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా కలుగుతుందని నవీన్ కుమార్ తెలిపారు.కావున గడువు ముగిసేలోపు జనసేన ఉద్యమి సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సభ్యత్వం కోసం ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, నామినీ ఆధార్, పర్మినెంట్ ఫోన్ నంబర్ మరియు రూ.400 నగదు తీసుకురావాలని సూచించారు. ఆసక్తి గల వారు సాధక్ (క్రియా వాలంటీర్) పసుపులేటి నవీన్ కుమార్‌ను 9618418515 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

# ప్రజాప్రతినిధులే డ్రగ్స్ కు అడ్డాగా మారడం దురదృష్టకరం

**- సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ. రవి విమర్శ**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

డ్రగ్స్ ను అరికట్టాల్సిన, అడ్డుకోవలసిన ప్రజాప్రతినిధులే ఆ డ్రగ్స్ పార్టీలకు వెళ్లడం, పట్టుబడడం, విచారణను ఎదుర్కోవడం సిగ్గుచేటని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ.రవి ప్రకటనలో విమర్శించారు. హైదరాబాద్ శివారులోని ఫామ్ హౌస్ లో డ్రగ్స్ పార్టీ నిర్వహిస్తూ పట్టుబడిన వారిలో ఏలూరు జిల్లా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ఉన్నట్లు, పట్టుబడినట్లు, విచారణ ఎదుర్కొంటున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆయన పైవిధంగా స్పందించారు. గతంలో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల కొనుగోలు కేసుకి కేంద్రబిందువుగా వార్తలకు ఎక్కిన తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ లోనే శనివారం రాత్రి ఈ ఘటన చోటు



చేసుకున్నట్లు తెలుస్తుందన్నారు. అక్కడ జరిగిన డ్రగ్స్ పార్టీలో ఏలూరు జిల్లా ఎంపీ పొట్ట మహేష్ కుమార్ యాదవ్ జైపూర్ మాజీ ఎమ్మెల్యే నితీష్ శర్మను తీసుకువచ్చినట్లు, ఈ సందర్భంగానే ఆయన పోలీసులకు పట్టుబడినట్లు, విచారణ ఎదుర్కొంటున్నట్లు వార్తల రావడం చాలా హీనకరమైన విషయం అన్నారు. కంచె చేను మేసినట్లుగా డ్రగ్స్ ను అరికట్టాల్సిన ప్రజాప్రతినిధులే ఆ డ్రగ్స్ సేవిస్తూ, పోలీసులకు పట్టు పడడం బాధాకరమన్నారు. ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసి, వారి ఆర్థిక పరిస్థితులను విచ్ఛిన్నం చేసి, వారి కుటుంబాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ ను సేవిస్తున్న ప్రజాప్రతినిధులు ప్రజలకు నీతి సూత్రాలు ఏ విధంగా చెబుతారని ఆయన ప్రశ్నించారు. నెల్లూరు జిల్లాలో యువకుడు, కళాకారుడైన పెంచలయ్య అక్కడి డ్రగ్స్ మాఫియాకి వ్యతిరేకంగా ప్రజల తరపున పోరాడినందుకు హత్య చేసిన సంఘటనను ఆయన గుర్తు చేశారు. డ్రగ్స్ మాఫియా బరితెగించి హత్యలు కూడా చేస్తున్నారంటే వారికి కొందరు ప్రజాప్రతినిధులు, మరికొందరు అధికారులు అండదండలు పూర్తిగా ఉండడమే కారణమని అన్నారు. ఈ మధ్య కాలంలోనే ఏలూరు జిల్లాలో జీలుగుమిల్లి ఏలూరులలో పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుపడ్డాయని తెలిపారు. ఈవిధంగా డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్మకాలు సాగుతున్నాయి అంటే ముందుగా అమ్మేవారినే కాకుండా వారికి అండగా ఉంటున్న ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులను గుర్తించాలని, వారిని కఠినంగా శిక్షించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మాటలు కోటలు దాటే విధంగా చెప్పడం కాకుండా తన,మన బేధం లేకుండా ఎంతటి వారినైనా విడిచిపెట్టకుండా విచారణ జరిపి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని అన్నారు. గతంలో ఎమ్మెల్యేలు కొనుగోలుకు అడ్డాగా ఉన్న ఫామ్హౌస్ నేడు ఈ డ్రగ్స్ పార్టీకి నిలయంగా మారడం, పట్టుకోవడానికి వచ్చినటువంటి పోలీసులపై తుపాకులతో కాల్పులు జరపడం వలన ప్రజలకు ఏ విధమైన సందేశాన్ని ఈ ప్రజాప్రతినిధులు ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిజంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా పనిచేసే వారు అయితే, డ్రగ్స్ ని అరికట్టే వారైతే, అనైతిక, అసంగిక చర్యలను నిలవరించేవారైతే ఈ ఘటనలో ఉన్నది ఎవరైనా సరే, ఎంతటి వారైనా సరే, తన-మన బేధం విడిచి విచారణ చేపట్టాలని, నిందితులను గుర్తించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. తద్వారా డ్రగ్స్ అమ్మకాలను అడ్డుకట్ట వేయాలని, డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి పనిచేయాలని కోరారు.

# గర్భిణీలకు అత్యుత్తమ వైద్య సేవలందించాలి

**- ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు మంచి వైద్యసేవలతో పాటు ఫ్రీ డెలివరీలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి.**

**- ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే వైద్యసేవలుపై ప్రజలకు సంతృప్తిస్థాయి పెరగాలి.**

**- ప్రభుత్వ హాస్పటల్ నుండి ఏ ఒక్క ఫిర్యాదు వచ్చినా శాఖాపరమైన చర్యలు తప్పవు.**

**- జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు వార్డులను ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

స్థానిక జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రిలో ఆదివారం హై-డిపెండెన్సీ యూనిట్, డెలివరీ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, గైనకాలజీ వార్డు, పోస్టు ఆపరేటివ్ వార్డు, బాలింతలు వార్డు, తదితర వార్డులను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీలు చేశారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వారి కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టరు మాట్లాడారు. హాస్పటల్లో వైద్యసేవలు ఏలాగ ఉన్నాయని, డాక్టర్లు, వైద్య సిబ్బంది బాగా చూస్తున్నారా, సమయానికి మందులు ఇస్తున్నారా, టైమ్ ప్రకారం ఆహారం పెడుతున్నారా అని అడగగా మాకు వైద్యసేవలు బాగానే అందుతున్నాయని, మాకు ఏటువంటి ఇబ్బందులు లేవని వారు చెప్పడంతో జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. డాక్టరు ఎన్టీఆర్ వైద్య సేవ హెల్ప్ డెస్క్ కంప్యూటరు డేటాను పరిశీలించి, వివరాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించామని





తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు మంచి వైద్యసేవలతో పాటు ఫ్రీడెలివరీలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యసేవలుపై ప్రజలకు సంతృప్తి స్థాయి పెరగాలని, వచ్చిన ప్రతి పేషెంటును చిరునవ్వుతో పలకరించి వైద్యసేవలు అందించాలని అన్నారు. ఏ ఒక్క ఫిర్యాదు వచ్చినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలు ప్రసవాలు పెరిగే విధంగా గైనకాలజిస్టు, వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర పరిస్థితులలో ఆస్పత్రులకు వచ్చేరోగులకు ఏటువంటి డేటా, వివరాలు కోసం సమయం వృధా చేయకుండా తక్షణమే వైద్యులు వైద్యసహాయం అందించాలని అన్నారు. సాధ్యమైనంత వరకు ప్రభుత్వ ఆసుపత్రుల లో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చూడాలని, సిజేరియన్ల శాతం తగ్గే విధంగా డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులుపట్ల మర్యాదగా వ్యవహరించాలని, పరిశుభ్రమైన వాతావరణ ఉండాలని, వార్డులలో బెడ్ షీట్స్ ఎప్పటికప్పుడు మార్చే విధంగా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.జిల్లా కలెక్టరు వెంట ఇంచార్చి ఆర్ యంవో డా.బి.ప్రసాదు రెడ్డి, డా.కె.టి.యల్. హైమావతి, డా.యస్. హర్షవర్ధన్, తహశీల్దారు కె.గాయత్రీదేవి, ఏఎన్ఎంలు, వైద్య సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం

**ఏర్పేడు, మార్చి 15, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**

ఏర్పేడు మండల పరిధిలోని అంజిమేడు కృష్ణగిరి కాలనీలో పేద మహిళలకు అండగా నిలిచేందుకు 'షేర్ జీసస్ వర్డ్ మినిస్ట్రీస్' ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. స్పెయిన్‌కు చెందిన రావిరెట్లా ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో, సుమారు 12 కుట్టు మిషన్ల ద్వారా మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణను ఏర్పాటు చేశారు. ?ఈ సందర్భంగా షేర్ జీసస్ వర్డ్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ప్రెసిడెంట్ జోసఫ్ మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లోని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో ఈ ఉచిత శిక్షణను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, నేత్ర సొసైటీ ప్రెసిడెంట్ మేరీ, వెంకటరత్నం, టైలరింగ్ టీచర్ సుమతి, శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పాములను పట్టే రియల్ హీరో

**- 27 సార్లు పాము కాటు... అయినా సేవలో వెనక్కి తగ్గని సుధాకర్**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**



పాములను పట్టి అడవుల్లో విడిచే సేవ చేసే సుధాకర్‌ను ప్రజల ప్రశంసిస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ నివాసి వేమవరపు సుధాకర్ నియోజకవర్గానికి చేసిన సేవకు విలువ కట్టలేనిది, ఎక్కడ పాములు కనిపించి ప్రజలు భయాందోళనలకు గురయ్యే సమయంలో వెంటనే అక్కడికి చేరుకుని వాటిని సురక్షితంగా పట్టి అడవుల్లో విడిచే సేవలో వేమవరపు సుధాకర్ విశేషంగా సేవలందిస్తున్నారు.చిన్నతనం నుంచే పాములను పట్టుకోవడంలో నైపుణ్యం కలిగిన ఆయన ఇప్పటివరకు సుమారు 15 వేల పాములను పట్టుకుని అడవుల్లో విడిచినట్లు సమాచారం.పాము కాటు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడం,పాము కరిసిన వారికి తక్షణ ఫస్ట్ ఎయిడ్ అందించడం వంటి సేవలను కూడా సుధాకర్ అందిస్తున్నారు.ఇప్పటివరకు సుమారు 20 మందిని పాము కాటు నుంచి రక్షించినట్లు ఆయన తెలిపారు.సేవలందిస్తున్న సమయంలో ఇప్పటివరకు సుమారు 27 సార్లు పాములు కరిచినా కూడా ఆయన వెనుదిరగకుండా తన సేవలను కొనసాగిస్తున్నారు.ప్రస్తుతం 60 సంవత్సరాల వయస్సులో కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా సేవలందించడం విశేషం.సుధాకర్ చేస్తున్న సేవలను స్థానిక ప్రజలు అభినందిస్తూ, ఆయన సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొంటున్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**- చెస్ టోర్నమెంట్లో విద్యార్థులకు సూచించిన ఎమ్మెల్యే వెంకటరాజు**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలంలోని కింగ్స్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ -- 2026 కార్యక్రమానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచాలని సూచించారు. చదువు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సృజనాత్మకతను పెంపొందించే విధంగా ఉండాలని





అన్నారు. చెస్ వంటి మేధస్సును పెంపొందించే క్రీడలు విద్యార్థులలో ఆలోచనా శక్తి మరియు నిర్ణయ సామర్థ్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు , స్కూల్ యాజమాన్యం,సాప్ డైరెక్టర్ సమక్షంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులతో కలిసి సరదాగా చెస్ ఆడుతూ వారికి ప్రోత్సాహం అందించారు.విద్యార్థుల్లో మేధస్సు, క్రమశిక్షణ మరియు వ్యూహాత్మక ఆలోచనలను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు.

## పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి,మార్చి 15,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**



ఆంధ్రప్రదేశ్ పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. పరీక్షలు రాయబోయే విద్యార్థులందరికీ "ఆల్ ది బెస్ట్" తెలియజేస్తూ ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తులో ఒక కీలక దశ అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు విద్యార్థులు చేసిన కృషిని పరీక్షల ద్వారా నిరూపించుకునే సమయం ఇదని, ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సంబంధిత అధికారులకు ముందుగానే సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. హాల్ టికెట్ చూపిన విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా అవసరమైన సహకారం అందించాలని కూడా సూచించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం, నీడ ఏర్పాట్లు మరియు ఇతర అవసరమైన సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ సమయపాలన పాటించాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు ధైర్యం చెప్పి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడానికి ప్రోత్సహించాలని ఆయన కోరారు.చివరగా శ్రీకాళహస్తి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పదో తరగతి విద్యార్థులందరికీ మంచి ఫలితాలు రావాలని ఆకాంక్షిస్తూ మరోసారి "ఆల్ ది బెస్ట్" తెలిపారు.

# విజయ్‌తో పవన్ కళ్యాణ్ మంతనాలు?



**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమిని విజయపథంలో నడిపించిన పవన్ కళ్యాణ్, ఇప్పుడు అదే ఫార్ములాను తమిళనాడులో అమలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దళపతి విజయ్‌ని ఎన్డీఏ కూటమిలోకి ఆహ్వానించడం ద్వారా డీఎంకేకు గట్టి పోటీ ఇవ్వాలని బీజేపీ భావిస్తోంది. ఈ బాధ్యతను పవన్ కళ్యాణ్‌కు అప్పగించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ అంశంపై జరుగుతున్న ప్రచారంతో పవన్ కళ్యాణ్ తమిళ మీడియాకు ఇంటర్వ్యూ ఇస్తున్నారు.తంతి టీవీకి ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో పవన్ కళ్యాణ్ విజయ్ నటించిన జననాయగన్ చిత్ర సెన్సార్ వివాదం, కరూర్ ఘటనపై సీబీఐ విచారణ వంటి పరిణామాలపై స్పందించారు. ఈ ఇంటర్వ్యూలో పవన్ కళ్యాణ్ కేవలం విజయ్ గురించే కాకుండా, తమిళనాడులో రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాల అవశ్యకతను వివరించినట్లుగా తెలుస్తోంది. ఏపీలో తాము సాధించిన విజయం, కూటమి పార్టీల మధ్య సమన్వయం ఎలా ఉందనే విషయాలను పంచుకున్నారు.ఆదివారం పవన్ ఇంటర్వ్యూనూ తంతి టీవీ ప్రసారం చేయనుంది. విజయ్ పార్టీ టీవీకే నాయకులు ప్రస్తుతం ఒంటరిగా వెళ్లాలని భావిస్తున్నప్పటికీ, పవన్ చర్చల తర్వాత వారి ఆలోచనా ధోరణిలో మార్పు వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్న ఈ ఇంటర్వ్యూపై అటు విజయ్ అభిమానులు, ఇటు రాజకీయ నేతలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విజయ్‌ను ఎన్డీఏలోకి తీసుకురావడంలో పవన్ కళ్యాణ్ ఎంతవరకు సఫలమయ్యారు? సీబీఐ విచారణపై ఆయన స్పందన ఏమిటి అనే ప్రశ్నలకు ఈ ఇంటర్వ్యూ ద్వారా స్పష్టత రానుంది.

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**శ్రీకాళహస్తి, మార్చి 15,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**



ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం పట్టణంలోని మహేష్ కళ్యాణ సదన్‌లో సద్భావన సదస్సు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిణి సభ్యులు దువ్వూరు యుగంధర్ ముఖ్య వక్తగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందుత్వంలో వర్ణ వ్యవస్థ పుట్టుక ఆధారంగా కాకుండా గుణాలు, కర్మల ఆధారంగా ఏర్పడిందని చెప్పారు. గత వెయ్యి సంవత్సరాల ఇస్లాం, బ్రిటిష్ పాలనల సమయంలో ఈ వ్యవస్థ అసలు అర్థం మారిపోయి కులాల మధ్య విభేదాలు పెరిగాయని పేర్కొన్నారు. హిందువులు కుల భేదాలతో విభజించబడడం వల్ల సమాజంలో ఐక్యత దెబ్బతిందని ఆయన అభిప్రాయపడ్డారు.భవిష్యత్తులో హిందూ సమాజం బలంగా ఉండాలంటే సమాజ పెద్దలు అందరూ కలిసి పనిచేసి కులాల మధ్య ఉన్న విభేదాలను తొలగించి ఐక్యతను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అనంతరం సమావేశానికి హాజరైన సమాజ పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించారు.కార్యక్రమంలో సద్భావన ప్రముఖ్ చిలకా రంగయ్య, ఆర్ఎస్ఎస్ శ్రీకాళహస్తి ఖండ కార్యవాహ పీవీ సుబ్రహ్మణ్యం రెడ్డి, జ్యేష్ఠ కార్యకర్త అంజూరు బాలసుబ్రమణ్యం, ఖండ కార్యకారిణి సభ్యులు సురేష్, మాజీ టెంపుల్ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, బాస్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీపురం సుధాకర్, బీఎంఎస్ నాయకులు సొట్ట సుకుమార్, బీజేపీ మాజీ తిరుపతి జిల్లా అధ్యక్షులు బి. చంద్రప్ప, బీజేపీ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, ఉప్పు కృష్ణయ్య, పగడాల ప్రతాప్, సిద్దులు ప్రసాద్, పసుపులేటి నవీన్, బీజేపీ నాయకులు చందు, రవి, సంఘ స్వయంసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి: గంగలపూడి గిరిధర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మార్చి 15,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**



చిందేపల్లి శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్ధేశ్వర ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి నేటి నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలు రాయబోయే విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్" చెబుతూ ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు.ఈ సందర్భంగా గంగలపూడి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటివని అన్నారు. ఇప్పటివరకు విద్యార్థులు చేసిన కృషిని ఈ పరీక్షల ద్వారా నిరూపించుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా, సమయపాలనతో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడంతో పాటు పూర్తి ఏకాగ్రతతో ప్రశ్నలకు సమాధానాలు రాయాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు ధైర్యం ఇచ్చి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడానికి ప్రోత్సహించాలని కోరారు

# నూరు శాతం ఉత్తీర్ణతతో ఏపిలో మొదటి స్థానంలో నిలవాలి

**- అక్షర ఆంధ్ర ఫైనల్ పరీక్షలు పారదర్శకంగా, ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి**

**- వయోజన అభ్యాసకులు ఫైనల్ పరీక్షలను పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

స్థానిక 23వ డివిజన్ ఫిరంగులదిబ్బ శ్రీ సాయీశ్వరి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం అక్షర ఆంధ్ర ఫైనల్ పరీక్షలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోజన అభ్యాసకులకు ఫ్రీ ఫైనల్ పరీక్షలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఈరోజు జిల్లా వ్యాప్తంగా ఫైనల్ పరీక్షలకు 97,200 మంది వయోజన విద్యా అభ్యాసకులు పరీక్షలు వ్రాస్తున్నారని, 588 సెంటర్లు ఏర్పాట్లు చేసి, 2,117 మంది పరీక్షలు నిర్వాహకులను నియమించామని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో మంచినీరు, వేసవి దృష్ట్యా ఓఆర్ యస్ ప్యాకెట్లను, మౌలిక సదుపాయాలను కలుగజేసి ఒక ఏఎన్ యంను అందుబాటులో ఉంచామని అన్నారు. అక్షర ఆంధ్ర అభ్యాసకులు నూటికినూరు శాతం విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ లో మొదటి స్థానం నిలిచి, అందరికీ స్ఫూర్తిని ఇచ్చేలా మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఫైనల్ పరీక్షలు పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులులేకుండా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించామని అన్నారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్తు, కూర్చోవడానికి సరిపడా ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పరీక్షలు నిర్వహణలో నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ఫైనల్ పరీక్షలకు హాజరయ్యే అభ్యాసకులు నుండి తప్పనిసరిగా హాజరు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ ఉప సంచాలకులు జి.సి.హెచ్.ప్రభాకర్, మెప్మా పిడి యం.రాజబాబు, తహశీల్దారు కె.గాయత్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.





# జనసేన సభ్యత్వాలు పెంచడం ద్వారా పార్టీ మరింత బలోపేతం

**- జనసేన సభ్యత్వం నమోదు కు ఇంకో మూడు రోజులు సమయం మాత్రమే మిగిలి ఉంది.**

**- ఏలూరులో ఇప్పటికే 8000 పైగా సభ్యత్వాలు నమోదు అయ్యాయి**

**- ఈ మూడు రోజుల సమయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి - రెడ్డి అప్పల నాయుడు**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

జనసేన పార్టీ క్రియాశీలక ఉద్యమి సభ్యత్వ నమోదు కు ఇంకో మూడు రోజులు మాత్రమే సమయం మిగిలి ఉందని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు తెలిపారు.5 వ విడత క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం లో భాగంగా ఏలూరులో ఇప్పటికే 8000 వేలకు పైగా సభ్యత్వాలు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ మూడు రోజుల్లో కూడా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఏలూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్క జన సైనికుడు, వీర మహిళలు పార్టీ పొడిగించిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పదో తారీకుతో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగిసినప్పటికీ క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ నాయకుల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. పొడిగించిన ఈ సమయాన్ని ఏలూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఉన్న ప్రతి ఒక్క జనసైనికుడు వినియోగించుకుని క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరించి, పార్టీ ఉద్యమ సభ్యత్వాలను పెంచే దిశగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.. నియోజకవర్గం లో జనసేన సభ్యత్వాలను పెంచడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయవచ్చని ఆయన తెలిపారు.



# శ్రీకాళహస్తిలో ఘనంగా పెద్దపల్లి శేఖర్ కి జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మార్చి 15, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**



మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అయిన పెద్దపల్లి శేఖర్ యొక్క జన్మదిన వేడుకలు శ్రీకాళహస్తిలో ఎంతో వైభవంగా, అభిమానుల హర్షధ్వానాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర స్థాయిలో తన ప్రత్యేక నాయకత్వం, సేవా దృక్పథం, బడుగు బలహీన వర్గాల సమస్యలపై పోరాట పటిమ, కార్యకర్తల పట్ల అంకితభావంతో ఉంటూ గుర్తింపు పొందిన శేఖర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ వేడుకలు ఎండీపీఎస్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలచంద్ర ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ముందుగా శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి విచ్చేసిన పెద్దపల్లి శేఖర్ కి ఎండీపీఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీకాళహస్తీశ్వర స్వామి సమేత జ్ఞానప్రసూనాంబిక అమ్మవార్లకు ప్రత్యేక దివ్యదర్శనం కల్పించి, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం ఉత్సాహభరిత వాతావరణంలో జన్మదిన వేడుకలు కొనసాగాయి. నాయకులు, కార్యకర్తల సమక్షంలో పెద్దపల్లి శేఖర్ కేక్ కట్ చేయగా, హర్షాతిరేకాలతో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. నినాదాలు, అభినందనల మధ్య ఆ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో పాస్ట్ న్యూస్ ఏపీ స్టేట్ బ్యూరో పెద్దపల్లి అశోక్ కుమార్, ఎండీపీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సీవీ రమణ, రాయలసీమ ఇంచార్జ్ విజయ్ కుమార్, రామాంజులు, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలచంద్ర, మునిరత్నం, భార్గవ్, సాయి వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో సద్భావనా సదస్సు

**శ్రీకాళహస్తి, మార్చి 15, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**

ఆర్.ఎస్.ఎస్ సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తిలోని మహేష్ కళ్యాణ సదన్‌లో సద్భావనా సదస్సు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా దువ్వూరు యుగంధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందుత్వంలో వర్ణాలు గుణకర్మల ఆధారంగా ఏర్పడ్డవని, పుట్టుక ఆధారంగా కాదన్నారు. ఇస్లాం పాలన, బ్రిటిష్ పాలన కాలంలో ఈ భావనను వక్రీకరించి కులాల మధ్య అంతరాలు పెంచారని పేర్కొన్నారు. అదే నిజమని నమ్మి హిందూ సమాజం కులభేదాలతో అనైక్యమైందన్నారు. ఈ పరిస్థితిని



గుర్తించకపోతే హిందూ సమాజ భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలోని సమస్యలను తొలగించేందుకు హిందూ సమాజ పెద్దలంతా సమైక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన పలువురు హిందూ సమాజ ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిలకా రంగయ్య, పీవీ సుబ్రహ్మణ్యం రెడ్డి, అంజూరు బాలసుబ్రమణ్యం, సురేష్, అంజూరు శ్రీనివాసులు, శ్రీపురం సుధాకర్, సొట్ట సుకుమార్, బి. చంద్రప్ప, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఉప్పు కృష్ణయ్య, పగడాల ప్రతాప్, సిద్దులు ప్రసాద్, పసుపులేటి నవీన్, చందు, రవి, సంఘ స్వయంసేవకులు, శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల కుల పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంధకారంలో మయూర్ నగర్ జర్నలిస్ట్ కాలనీ

**– వీధి దీపాల కోసం కాలనీ వాసుల ఆందోళన**

**శ్రీకాళహస్తి, మార్చి 15,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**

పట్టణంలోని రాజీవ్ నగర్ సమీపంలో ఉన్న మయూర్ నగర్ జర్నలిస్ట్ కాలనీ గత రెండు నెలలుగా అంధకారంలో మగ్గుతోంది. కాలనీలోని వీధి దీపాలు పనిచేయకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ విద్యుత్ అధికారులకు పలుమార్లు తెలియజేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలనీ చుట్టుపక్కల ముళ్ల చెట్లు ఎక్కువగా ఉండటంతో పాటు ఎండాకాలం కావడంతో విషసర్పాలు సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రివేళల్లో చీకటి కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో కాలనీ ప్రజలు బిక్కుబిక్కుమంటూ రోడ్డు మీద



నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఇంటి పన్నులు, కొళాయి పన్నులు వసూలు చేయడంలో ముందుండే మున్సిపల్ అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న ఇలాంటి ప్రాథమిక సమస్యలపై కూడా దృష్టి సారించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మయూర్ నగర్ జర్నలిస్ట్ కాలనీలో వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేసి ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

కేంద్రం ఆధ్వర్యంలో అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) వంటి పలు జాతీయ వైద్య సంస్థల్లో నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది. ఇందులో దేశవ్యాప్తంగా 2551 ఖాళీలు ఉన్నాయి.మొదటి నెల నుంచే రూ.85,000కు పైగా జీతాన్ని పొందవచ్చు. నర్సింగ్ పోస్టులలో 80 శాతం మహిళలతో, 20 శాతం పురుషులను తీసుకుంటారు. ఈ పరీక్షలో ప్రిలిమ్స్, మెయిన్స్ ఉంటాయి. ఈ రెండింటిలో విజయం సాధించిన



వారికి సర్టిఫికెట్లు పరిశీలించి, అభ్యర్థుల ప్రాధాన్యం ప్రకారం పోస్టులు ఇస్తారు. అర్హత: బీఎస్సీ నర్సింగ్ / పోస్టు బేసిక్ బీఎస్సీ నర్సింగ్ లేదా జీఎన్ఎంతో పాటు కనీసం 50 పడకల ఆసుపత్రిలో రెండేళ్ల పనిచేసిన అనుభవం ఉండాలి. వయసు : 30 ఏళ్లలోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు కేటగిరీ ప్రకారం పది నుంచి పదిహేనేళ్లు సడలింపులు వర్తిస్తాయి.ఆన్‌లైన్ దరఖాస్తులు : మార్చి 16 సాయంత్రం 5 వరకు స్వీకరిస్తారు.దరఖాస్తు ఫీజు: జనరల్, ఓబీసీలకు రూ.3000. ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ రూ.2400. దివ్యాంగులకు ఉండదు.ఆన్‌లైన్ పరీక్ష తేదీలు: స్టేజ్–1: 11.04.2026, స్టేజ్–2: 30.04.2026 వెబ్‌సైట్: https://aiimsexams.ac.in

# శ్రీకాళహస్తిలో హిందూ సమాజ పెద్దల సద్భావన సదస్సు

**శ్రీకాళహస్తి, మార్చి 15,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం శతవసంతాల సందర్భంగా పట్టణంలోని మహేష్ కళ్యాణ సదన్‌లో హిందూ సమాజ పెద్దల సద్భావన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి ఖండ కార్యవాహ పి. వెంకట సుబ్రహ్మణ్యం రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రాంత కార్యకారిణి సభ్యులు దువ్వూరు యుగంధర్ మాట్లాడుతూ హిందూ సమాజం ఒకప్పుడు ప్రపంచానికి విశ్వగురువుగా నిలిచిందన్నారు. ఆధ్యాత్మిక, విద్య, సాంస్కృతిక, సామాజిక, ధార్మిక రంగాల్లో హిందూ సంస్కృతి ప్రత్యేక స్థానం సంపాదించుకుందని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థ, పెద్దల పట్ల గౌరవం, గురువుల పట్ల భక్తి వంటి విలువలు హిందూ సమాజ బలానికి నిదర్శనమన్నారు.కాలక్రమంలో విదేశీ దురాక్రమణలు, మతమార్పిడుల ప్రభావంతో హిందూ సమాజంలో కొన్ని అవలక్షణాలు ఏర్పడి బలహీనతలు వచ్చినట్లు తెలిపారు. గత వైభవాన్ని తిరిగి స్థాపించుకోవడం ప్రతి హిందువు బాధ్యత అని అన్నారు. ఇందుకు సమాజంలోని కుల పెద్దలు, ఆధ్యాత్మికవేత్తలు ముందుండి హిందూ




ధర్మం గొప్పతనాన్ని ప్రజల్లో చైతన్యపరచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల కుల పెద్దలు, సామాజికవేత్తలు, వివిధ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఆయిల్ పామ్ గెలల నాణ్యత ప్రమాణాలు పై అవగాహనా సదస్సు

**గాయత్రి వార్తలు**



జగ్గంపేట మండలం, జగ్గంపేట గ్రామంలో గల వెంకటా ప్రగడ శ్రీరామ్ మూర్తి పామాయిల్ తోటలో, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్, పెద్దాపురం వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ గెలల కోత, నాణ్యత ప్రమాణాలు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా పతంజలి ఫుడ్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డి. జి. మ్ ) ఎ.యస్ ప్రకాష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటల్లో గెలలను కోసేటప్పుడు నాణ్యత ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని పక్వానికి వచ్చిన గెలలను మాత్రమే కోయాలని, దానివల్ల గెలల బరువు, అధిక ఆదాయాన్ని రైతులు పొందుతారని,అలాగే దీనికి గెలలు కోసేవారు మరియు రైతులు సహకరించాలని, గెలలు కోసేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, హార్వెరస్టర్స్ చిన్నపాటి సమస్యలను తెలుస్కుని కంపెనీ దృష్టికి తీసుకువెళ్తామని చెప్పడం జరిగింది.అదేవిధంగా నాణ్యతమైన పక్వానికి వచ్చిన గెలలను ఎలా కోయాలో అందరి సమక్షంలో అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గెలలు కోసేవారు (హార్వెరస్టర్స్ ) కంపెనీ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగింది.

# పది పరీక్షలకు సర్వం సిద్ధమైంది.

**– విద్యాశాఖ అధికారి బి.సత్యనారాయణ సింగ్.**

**గాయత్రి వార్తలు**



పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని విద్యాశాఖ అధికారి బి. సత్యనారాయణ సింగ్ ఆదివారం పాత్రికేయులకు తెలిపారు. ఏ.ఎం.జి, వేద పాఠశాల, మోడరన్ గ్రీన్ వ్యాలీ, భారతరత్న ఇందిరాగాంధీ మునిసిపల్ ఉన్నత పాఠశాల, ఎస్పీ టిఆర్కేమ్, చైతన్య లిటిల్స్ ఎలైట్, ఆర్ వి ఎస్ సి వి ఎస్ ఉన్నత పాఠశాల, భాష్యం, శారద జడ్పీ ఉన్నత పాఠశాల, పసుమర్రు జడ్పీ ఉన్నత పాఠశాల, చార్లెస్ పాఠశాల,ఇలా 11 సెంటర్ లను ఏర్పాట్లను పరిశీలించామన్నారు.సుమారుగా 2,602 మంది విద్యార్థులు రెగ్యులర్,340 ప్రైవేట్ విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని,117 సిబ్బందిని ప్రభుత్వం ఇప్పటికే నియమించిందని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేలంకలో ఘనంగా శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ 2వ వార్షికోత్సవ వేడుకలు

**– వార్షికోత్సవం సందర్భంగా నాన్ వెజ్ వంటకాలతో మహా అన్నదానం**



**గాయత్రి వార్తలు**

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంకలో జగనన్న కాలనీలో వెలసిన గ్రామ దేవత శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ 2వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించికొని నాన్ వెజ్ వంటకాలతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దోమాల గంగాధర్,నీలగిరి చిట్టిబాబు,శెట్టి చిన్న సత్తిబాబు మాట్లాడుతూ శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ 2వ అమ్మవారి వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామ ప్రజల సహాయ సహకారాలతో మహా అన్నదానం చేయడం జరిగిందన్నారు.శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి చల్లని చూపుతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.అలాగే ఈ మహా అన్నదానానికి సహకరించిన గ్రామ ప్రజలకు,అన్న ప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.అన్న ప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో దోమాల కృష్ణ జడ్జి,బేతాళ భాస్కరరావు,ఇంటి చెల్లారావు ఆలయ కమిటీ సభ్యులు అడబాల శ్రీను,దోమాల రాజా,దేవర దావీదు,శెట్టి పెద్ద సత్తిబాబు,శెట్టి సాంబ మూర్తి, నీలగిరి అప్పోజి,శెట్టి బుజ్జి, ఇంటి తమ్మాజీ,ఎలుబండి శివ,దోమాల అశోక్,నీలగిరి కాశీ, అల్లు లోవ,బస్వా చిట్టిబాబు,ఆకుల పెద్దకాపు గ్రామస్తులు,గ్రామ పెద్దలు, జగనన్న కాలనీ యూత్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదరికం నిర్మూలన అనేది విద్యతోనే సాధ్యమవుతుందన్న రంగయ్య

**శ్రీకాళహస్తి, మార్చి 15, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**

దేశంలో పేదరికాన్ని నిర్మూలించాలంటే కేవలం విద్యతోనే సాధ్యపడుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దిద్దు రంగయ్య పేర్కొన్నారు. శ్రీకాళహస్తి మండలంలోని ఊరందురు హరిజనవాడలో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆదివారం



పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చునని సూచించారు. మీరు ఇష్టపడి చదివి ప్రయోజకులు అయినప్పుడు ఇటు తల్లిదండ్రులకి, అటు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకువస్తాయని చెప్పారు. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొని మీ జూనియర్స్ కూడా ప్రయోజకులు కావటానికి అవకాశం ఉంటుందని చెప్పారు. కేవలం విద్యలోనే కాకుండా అన్ని రంగాలలో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు. స్కిల్ డెవలప్మెంట్ పై కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తమ దీవెనలు అందించారు. కార్యక్రమంలో నరేందర్, వినోద్, అరుణాచలం, సంజీవ ప్రసాద్, చెంచు కృష్ణ, ఢిల్లీ బాబు, మనోజ్ పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు పటిష్ట భద్రత

**–టూ టౌన్ సిఐ నాగరాజు**

**శ్రీకాళహస్తి, మార్చి – 15, గాయత్రి వార్తలు :రిపోర్టర్: మునిరత్నం**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు టూ టౌన్ సిఐ నాగరాజు తెలిపారు. మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు, పరీక్షలకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతరులు ఉండరాదని ఇన్స్పెక్టర్ నాగరాజు స్పష్టం చేశారు. అలాగే పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.




# కాట్రేనికోన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పి ఎస్ నాయుడు

**గాయత్రి వార్తలు**

కాట్రేనికోన మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పిఎస్ నాయుడు( ఆంధ్రప్రభ) , కోశాధికారిగా గ్రంధి సూర్యనారాయణ గుప్తా ( నానాజీ)( గ్రేటర్ న్యూస్)ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా వీరిని బిజెపి సీనియర్ నాయకులు మోకా వెంకట సుబ్బారావు వీరిని సన్మానించి అభినందించారు .



*GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,* SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.